# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 144 క్రిష్ణా, బుధవారం 18 - 02 - 2026 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


# ఫేక్ రిపోర్టర్లు చాలా'మణి'...

- దౌర్జన్యమే దెయ్యంగా..ఆగడలకు అడుగులు..
- విజయవాడ కమిషనరేట్ ఇబ్రహీంపట్నం సీఐ ఏ.చంద్రశేఖర్ కు కంప్లైంట్ ఇచ్చిన క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్..
- పూర్తి ఎంక్వయిరీ చేసి చట్టరీత్యా చర్యలు చెప్పడతాం అని తెలిపిన సీఐ - చంద్రశేఖర్



**ఏపీ,విజయవాడ,ఫిబ్రవరి 17(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** ఇటీవలే కాలంలో నకిలీ ఐడి కార్డు లతో చలామణి అవుతున్న నకిలీ విలేఖరులు చాలా మంది తయారువుతున్నారు.ఇదే క్రమంలో కొందరు 'క్రైం కౌంటర్'దినపత్రిక ఐడి(నకిలీ) కార్డు లను సృష్టించి చలామణి అవుతున్నారు.క్రైం కౌంటర్ ఎం డి మరియు చీఫ్ ఎడిటర్ కే.వరప్రసాద్ ఆదేశానుసరంగా ఈ విషయాన్ని బ్యూరో చీఫ్ సల్మాన్ కాస్త లోతు గా పరిశీలించి దర్యాప్తు చెయ్యగా వరి వివరాలు ఫోన్ నంబర్లను కనుక్కున్నరు.అనంతరం వరి పేరు ఫోన్ నుంబర్ లను నకిలీ ఐడి కార్డు లతో జతపరిచి విజయవాడ కమిషనరేట్ పరిధిలోని ఇబ్రహీంపట్నం సి ఐ ఏ.చంద్రశేఖర్ కు లిఖిత పూర్వకంగా కంప్లైంట్ ఇచ్చారు. దింతో సీఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇచ్చిన సమాచారం మేరకు విచారణ జరిపించి నకిలీ విలేఖరులు గా చలామణి అవుతున్న వరిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. కంప్లైంట్ ఇచ్చేందుకు క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ తో పాటు తోటి జర్నలిస్టులు ఏ.బాబు,టీ. శ్రీనివాస రావు, పి.నరేష్, మురళి తదితరులు పాల్గున్నారు.

## ఫ్రాన్స్ సహకారంతో ఎవరెస్ట్ హైట్స్‌కు వెళ్లే హెలికాప్టర్ల తయారీ.. మోదీ



**క్రైం కౌంటర్ న్యూస్ ఫిబ్రవరి 17:** ముంబై: భారత్‌కు ప్రత్యేక భాగస్వామిగా ఫ్రాన్స్‌ను ప్రధాన నరేంద్ర మోదీ అభివర్ణించారు. ఫాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయెల్ మెక్రాన్ తో కలిసి కర్ణాటకలోని వేమగల్‌లో ఎయిర్‌బస్ హెచ్–125 హెలికాప్టర్ల తయారీ అసెంబ్లీ లైన్‌ను ప్రధానమంత్రి వర్చువల్ తరహాలో ప్రారంభించారు. ఫ్రాన్స్ సహకారంతో ఎవరెస్ట్ ఎత్తు వెళ్లగలిగే హెలికాప్టర్లను ఇండియాలోనే తయారు చేస్తామని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ముంబైలోని లోక్‌భవన్‌లో ఇరువురు నేతలు సమావేశ ద్వైపాక్షిక అంశాలపై చర్చించారు. అనంతరం సంయుక్తంగా మీడియా సమవేశంలో మాట్లాడారు.

ఎల్లలులేని బంధం

ఇరుదేశాల మధ్య భాగస్వామ్యాన్ని ప్రత్యేక ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యం దిశగా బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నాయని, రెండుదేశాల మధ్య మైత్రీ సంబంధాలకు ఎల్లలు లేవని మోదీ అన్నారు. లోతైన సముద్రాల నుంచి ఎత్తైన ఎవరెస్ట్ వరకూ తమ భాగస్వామ్యం కొనసాగుతుందన్నారు. రఫేల్ జెట్‌ల నుంచి ఎవరెస్టంత ఎత్తు వెళ్లగలిగే హైలికాప్టర్లను ఫ్రాన్స్ సహకారంతో భారత్‌లోనే తయారు చేయనున్నామని, ప్రపంచ దేశాలకు ఇక్కడి నుంచే ఎగుమతి చేస్తామని చెప్పారు. ఇవాల్టి కల్లోలిత ప్రపంచంలో అంతర్జాతీయ సుస్థిరతను సాధించే భాగస్వామ్యం ఇదని అన్నారు. కొన్ని రోజులక్రితమే ఐరోపా కూటమితో చారిత్రక స్వేచ్ఛా వాణిజ్యం ఒప్పందం కుదుర్చుకున్నామని గుర్తుచేశారు.

విశ్వసనీయ భాగస్వామి

భారత్‌ను తమకు అత్యంత విశ్వసనీయమైన భాగస్వామి అని ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ అన్నారు. చట్టబద్ధ పాలనను ఇరుదేశాలు బలంగా విశ్వసిస్తాయని, ఆచరణలో చూపెడుతున్నాయని పేర్కొన్నారు. ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు తమ సహకారం ఉంటుందన్నారు. ఇరుదేశాల రక్షణ సంబంధాలు రాఫెల్ జెట్ల నుంచి సబ్‌మెరైన్ల వరకూ విస్తరించినట్టు చెప్పారు.

## నిందితుడిని కఠినంగా శిక్షిస్తాం..

### మదనపల్లి బాలిక హత్యపై హోంమంత్రి స్పందన..



**క్రైం కౌంటర్ న్యూస్ ఫిబ్రవరి 17:** అన్నమయ్య జిల్లా మదనపల్లి ప్రాంతంలో ఏడేళ్ల బాలిక దారుణ హత్య కేసుకు కారకుడైన వ్యక్తిని కఠినంగా శిక్షిస్తామని ఏపీ హోంమంత్రి అనిత హామీ ఇచ్చారు. హత్యకు గురైన చిన్నారి తల్లిదండ్రులతో హోంమంత్రి మాట్లాడారు. వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. నిందితులకు కఠిన శిక్ష పడేలా ప్రభుత్వం చేస్తుందని హామీ ఇచ్చారుమృతురాలి కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని హోం మంత్రి అనిత స్పష్టం చేశారు. ఘటనపై జిల్లా ఎస్పీతోనూ మాట్లాడారు. కేసును సీరియస్‌గా తీసుకుని నిందితులకు కఠిన శిక్ష పడేలా చేయాలని పోలీసులను ఆదేశించారు.


ఈ కేసులో మరో షాకింగ్ విషయం బయటకు వచ్చింది (ూఅస్త్రతీఘ ూతీఘుసవంష్ట్ర ఎతీఱఎవ అవషం). బాలికను హత్య చేసే ముందు నిందితుడు ఆమెపై లైంగిక దాడికి కూడా పాల్పడినట్టు పోస్ట్‌మార్టం నివేదికలో తేలిందని రాయలసీమ డీఐజీ కోయ ప్రవీణ్ తెలిపారు. నిందితుడిపై పోక్సో కేసు కూడా నమోదవుతుందని ఆయన వెల్లడించారు. నిందితుడికి కఠిన శిక్షపడేలా కేసును ముందుకు తీసుకు వెళ్తామన్నారు. పోస్టుమార్టం పూర్తి చేసి మృతదేహాన్ని బాలిక స్వగ్రామానికి తరలించినట్లు వెల్లడించారు.

## మదనపల్లె ఘటనపై చంద్రబాబు తీవ్ర విచారం ..

**క్రైం కౌంటర్ న్యూస్ ఫిబ్రవరి 17:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. మదనపల్లెలో చిన్నారి హత్య ఘటన కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బాలిక తల్లిదండ్రులను చంద్రబాబు ఫోన్‌లో పరామర్శించారు. ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన చంద్రబాబు.. ఇందుకు కారణమైన వారిని ఎట్టి పరిస్థితులలోనూ వదిలిపెట్టమని హామీ ఇచ్చారు. కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామన్నారు. మరోవైపు హోం మంత్రి వంగలపూడి అనిత కూడా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బాలిక కుటుంబ సభ్యులతో ఫోన్?లో మాట్లాడారు అనిత. నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేస్తామని.. చట్టప్రకారం శిక్షిస్తామని అన్నారు. బెయిల్ రాకుండా చూస్తామని బాలిక తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు.

అసలేం జరిగింది?

మరోవైపు మదనపల్లెలో ఏడేళ్ల బాలిక అదృశ్యమైంది. మూడు రోజుల కిందటి నుంచి కనిపించలేదు. దీంతో చుట్టుపక్కల పరిసరాలను గాలించిన కుటుంబసభ్యులు.. బాలిక ఆచూకీ తెలియకపోవటంతో మదనపల్లె పోలీసులను




ఆశ్రయించారు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు

2 లో

# రాళ్లపాడు ప్రాజెక్టును ఆధునికీకరించాలి



క్రైం కౌంటర్ న్యూస్, కందుకూరు, ఫిబ్రవరి 17 రాళ్లపాడు ప్రాజె క్టును నిర్మించి 70 ఏళ్లు పూర్తికావస్తున్నందున దాని భద్రత దృష్ట్యా ఆధునికీకరణ చేపట్టాలని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. ఎడమకాలువ పొడిగింపు పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. శాసనసభ సమావేశాలలో మంగళవారం ఆయన రాళ్లపాడు రిజర్వాయర్ సమస్యలను ప్రస్తావించారు. నియోజకవర్గంలోని వందకు పైగా గ్రామాలకు తాగునీరు, 25వేల ఎకరాలకుపైగా ఆయకట్టుకు సాగునీరందించడం ద్వారా తమ ప్రాంతానికి రాళ్లపాడు జీవనాడిగా ఉందన్నారు. అలాంటి ప్రాజెక్టు ఎన్నో ఏళ్లుగా మరమ్మతులకు నోచుకోక పరిస్థితి ఆందోళనకరంగా మారిందని తెలిపారు. ప్రాజెక్టు ఆధునికీకరణ పనుల్లో భాగంగా సివిల్ పనులు పూర్తిచేసినప్పటికీ మెకానికల్ పనులను సాంకేతిక ఇబ్బందుల కారణంగా చేయకుండా వదిలేశారని చెప్పారు. స్టాప్‌లాక్ గేట్లు దశాబ్దాలుగా ఆపరేట్ చేయలేదన్నారు. ఇలాంటి పరిస్థితుల నడుమ భారీ వరద వస్తే ప్రాజెక్టు భద్రతకే ముప్పు పొంచి ఉందని ఎమ్మెల్యే వివరించారు. 1994లో ఒకసారి, 1996లో మరోసారి ఈ ప్రాజెక్టుకు గండ్లుపడగా అప్పట్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవతో యుద్ధప్రాతిపదికన పునర్నిర్మాణం చేయడంతో పాటు అదనంగా రేడియల్ గేట్లు ఏర్పాటుచేశారని గుర్తుచేశారు. ప్రస్తుతం వరద నీటి నిర్వహణకు ఈ గేటే ?ల ఆధారంగా ఉన్నాయని వివరించారు. స్టాప్‌లాక్ గేట్లకు పూర్తిస్థాయి మరమ్మతులతోపాటు కుడి, ఎడమ కాలువల హెడ్ రెగ్యులేటర్లను కూడా ఆధునికీకరించాల్సిన అవసరం ఉందని కోరారు. గత సీజన్‌లో కుడికాలువ గేటు విరిగిపడిపోతే రైతులకు సాగు నీరందించేందుకు నానాప్రయాస పడాల్సి వచ్చిన దుస్థితిని గుర్తుచేశారు. అలాగే ఎడమకాలువ కింద ప్రస్తుతం 1,500 ఎకరాల ఆయకట్టు మాత్రమే ఉందన్నారు. లింగసముద్రం, వలేటివారిపాలెం మండలాల్లోని మెట్టప్రాంత రైతులకు మేలు జరిగేలా మరో 4వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించేందుకు ఈకాలువ పొడిగింపు పనులు మంజూరై ఉన్నా ప్రారంభించలేదని చెప్పారు. దీనిపై ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పందిస్తూ.. రిజర్వాయరు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# పొగాకు కొనుగోళ్లలో జాప్యం



**గత ఏడాది మార్చి 10న ప్రారంభం**

**ఈసారి ఇంతవరకు సన్నాహక చర్యలు శూన్యం**

**రైతుల ఇళ్లకు చేరిన మూడొంతుల పంట**

**కదలిక లేని బోర్డు యంత్రాంగం**

**కర్ణాటకలో మార్కెట్ ఒడిదొడుకులే కారణం**

**అక్కడ ఇంకా రైతుల వద్దనే 40శాతం పంట**

క్రైం కౌంటర్ న్యూస్, ఒంగోలు, ఫిబ్రవరి 17 ఈ ఏడాది పొగాకు కొనుగోళ్ల ప్రారంభం జాప్యం కానుంది. గత ఏడాది మార్చి 10న దక్షిణాది ప్రాంత వేలం కేంద్రాల్లో కొనుగోళ్లు ఆరంభించగా ఈ ఏడాది ఇంతవరకు ఆ ఊసే కనిపించడం లేదు. ఇప్పటికే మూడొంతుల పంట ఇళ్లకు చేరడంతో వేలంను ఎప్పుడు ప్రారంభిస్తారా అని రైతులు ఎదురుచూస్తున్నారు. బోర్డు అధికారులు మాత్రం అందుకు సంబంధించి ప్రాథమిక చర్యలు కూడా తీసుకోకపోవడం వారిలో ఆందోళన కలిగిస్తోంది. కర్ణాటకలో ప్రస్తుత సీజ న్ పొగాకు మార్కెట్ ఒడిదొడుకులు ఎదుర్కొంటూ ముందుకు సాగడం లేదు. ఇంకా అక్కడి రైతుల ఇళ్ల వద్ద 40 శాతం మేర పంట నిల్వ ఉంది. అది ఇక్కడ వేలం ప్రక్రియ ప్రారంభంపై ప్రభావం చూపే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ఉన్న వేలం కేంద్రాల్లో పొగాకు కొనుగోళ్లను ఎక్కువ సార్లు ఫిబ్రవరిలోనే మొదలుపెడతారు. గతేడాది మార్చి 10న ప్రారంభించారు.

**ముందస్తు సమావేశాలు లేవు**

గత ఏడాది కర్ణాటకలో మార్కెట్ ఆలస్యంగా ముగిసే పరిస్థితి ఉండటంతో ఇక్కడ మార్చి 10న ప్రారంభించారు. అధిక పంట ఉత్పత్తి, ధరలు సరిలేక వేలం మందగించడం ఇతరత్రా కారణాలతో నవంబరు వరకు ప్రక్రియ సాగింది. సకాలంలో అమ్మకాలు పూర్తికాక, డబ్బు అందక ఇక్కడి రైతులు ఇబ్బంది పడ్డారు. ఈఏడాది అయినా త్వరగా వేలం ప్రారంభించాలని అప్పట్లో రైతులు కోరారు. అయితే ఈ ఏడాది కొనుగోళ్ల ప్రారంభానికి మరింత ఆలస్యమయ్యే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. సాధారణంగా వేలం ప్రారంభించే నాటికి కనీసం నెలరోజులు ముందే వ్యాపార, రైతు ప్రతినిధులతో వేలం కేంద్రాల వారీగా, రీజియన్ స్థాయిలో బోర్డు ఉన్నతాధికారుల సమక్షంలో సమావేశాలు నిర్వహించి వేలం నిర్వహణ షెడ్యూల్‌ను బోర్డు అధికారులు ఖరారు చేస్తారు. అలాగే ఆయా వేలం కేంద్రాల్లో ముందస్తుగా తీసుకోవాల్సిన పలు చర్యలపై దృష్టిసారిస్తారు. అయితే ఫిబ్రవరి మూడో వారం వచ్చినా అలాంటి సన్నాహక చర్యలు బోర్డు అధికారుల నుంచి కరువయ్యాయి. దీంతో వేలం ఇప్పట్లో ప్రారంభించరా? అన్న అనుమానాలు రైతుల్లో వ్యక్తమవుతున్నాయి.

ఆలస్యమైతే ఇబ్బందులే..ఇదే విషయమై కొందరు రైతు ప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా తగు స్పందన లేదని సమాచారం. గతేడాది వలే ఈసారి కూడా పంట ఉత్పత్తి అధికంగానే కనిపిస్తోంది. కొనుగోళ్ల ప్రారంభం జాప్యమైతే అమ్మకాలు పూర్తికి ఇంకా ఎక్కువ సమయం పడుతుందని, అలాగైతే ఆర్థికంగా ఇబ్బంది పడతామన్న ఆందోళన రైతుల్లో వ్యక్తమవుతోంది. అయితే ఇక్కడ కొనుగోళ్లకు అధికారులు ఇంకా చర్యలు చేపట్టక పోవడానికి కర్ణాటకలో మార్కెట్ మందగమనంగా సాగడమే కారణమని తెలుస్తోంది. వాస్తవానికి కర్ణాటకలో ప్రస్తుత సీజన్ పంట ఉత్పత్తి ఎక్కువ ఏమీ లేదు. అక్కడ 100 మిలియన్ కిలోల ఉత్పత్తికి అనుమతిస్తే 85 మిలియన్ కిలోలు మించి పండిన దాఖలాలు లేవు. వేలం ప్రక్రియను కూడా గత ఏడాది అక్టోబరులోనే ప్రారంభించారు. అంటే ఈ సమయానికి అక్కడ కొనుగోళ్లు పూర్తి కావాలి. అయితే ఇప్పటివరకు 60శాతం మాత్రమే కొనుగోళ్లు జరగ్గా ఇంకా రైతుల ఇళ్ల వద్ద 40శాతం వరకు పంట ఉన్నట్లు సమాచారం. ఆరంభంలో కొంత మార్కెట్ నిలకడగా కొనసాగినప్పటికీ ఆతర్వాత ఒడిదొడుకులను ఎదుర్కొంది. ప్రస్తుతం కూడా అలాగే ఉంది.

మందకొడిగా మార్కెట్ కర్ణాటకలో వేలంను గరిష్ఠ ధర కిలో రూ.320తో వ్యాపారులు ప్రారంభించగా తర్వాత ధరలు పెరుగుతాయని అక్కడి రైతులు ఆశించారు. అందుకు భిన్నంగా గరిష్ఠ ధర రూ.300 నుంచి రూ.310లోపుగానే ఉండటంతోపాటు నాణ్యమైన లోగ్రేడ్‌ను అసలు కొనకపోతుండటంతో బేళ్లను రైతులు తీసుకురావడం తగ్గించారు. దానికితోడు సిగరెట్లపై జీఎస్‌టీ పెంపు కారణంగా జనవరిలో దాదాపు రెండువారాలు వేలం నిలిచిపోయింది. ప్రస్తుతం కూడా మార్కెట్ మందకొడిగా సాగుతోంది. ఈ పరిణామాలతో వేలం ప్రక్రియ పూర్తికి ఏప్రిల్ ఆఖరు వరకు సమయం పడుతుందనే అంచనా వేస్తున్నారు. అలాంటి పరిస్థితుల్లో ఇక్కడ తొందరపడి వేలం ప్రారంభిస్తే కంపెనీలు ఏ మేరకు అదనంగా బయ్యర్లను ఏర్పాటు చేసుకొని ఇక్కడ కొనుగోళ్లకు వస్తారు, ధరలు ఎలా ఉంటాయన్న మీమాంసలో బోర్డు అధికారులు ఉండిపోయారు. దీంతో ఇక్కడ కొనుగోళ్లపై ఒక నిర్ణయానికి రాలేకపోతున్నట్లు తెలుస్తోంది. అయితే రైతులు మాత్రం ఈసారి నాణ్యమైన పంట అధికంగా ఉత్పత్తి అవడంతో త్వరితగతిన కొనుగోళ్లను ప్రారంభించాలని కోరుతున్నారు.

# శరీరాలపై కొరడాల నాట్యం



క్రైం కౌంటర్ న్యూస్, కుప్పం, ఫిబ్రవరి 17 మోకాళ్లపై కూర్చున్నారు. పూజారుల కొరడా దెబ్బలు తిన్నారు. ఇలా అమ్మవారి మీద తమ భక్తిని చాటుకున్నారు. కుప్పంలో మంగళవారం నాటారు కులస్తుల (బెస్త కులస్తులు) ఆధ్వర్యంలో శ్మశాన కొల్ల పర్వం వైభవంగా.. ఒళ్లు గగుర్పొడిచేలా జరిగింది. మహాశివరాత్రి ముగిశాక వచ్చే అమావాస్యనాడు జరిగే ఈ పర్వాన్ని అంకాళపరమేశ్వరి జాతరగా కూడా పిలుస్తారు. కుప్పం పట్టణం కొత్తపేట నాటారు వీధిలో కొలువై ఉన్న అంకాళ పరమేశ్వరి మాతకు మంగళవారం ఉదయం ప్రత్యేక పూజలు జరిగాయి. అక్కడ్నుంచి అమ్మవారిని మధ్యాహ్నం వేళ డప్పులు, డోళ్ల వాయిద్యాల మధ్య ఊరేగింపుగా శ్మశానం వద్దకు తీసుకెళ్లారు. కుప్పం నడిబొడ్డున ఉన్న శ్మశానంలో అంకాళపరమేశ్వరిని కొలువుదీర్చారు. అంతకుముందే అమ్మవారి భీకర రూపాన్ని శ్మశానం నడిబొడ్డున మట్టితో తీర్చిదిద్దారు. శ్మశానంనుంచి తవ్వితీసిన మానవ కంకాళాలు, ఎముకలతో అలంకరించి, పసుపు కుంకుమలతో పూజలు చేశారు. నిమ్మకాయలు కోసి, జంతు బలులిచ్చి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. అప్పుడు ప్రారంభమైంది అసలైన శ్మశాన కొల్ల ఉత్సవం. డప్పుల మోతకు భక్తులు పూనకాలతో ఊగిపోతూ శ్మశానం మీద పడ్డారు. మన్ను సమాధులనుంచి మానవ కంకాళాలు తవ్వితీసి పళ్లతో కరకర కొరుతూ నృత్యం చేస్తూ భీతావహ దృశ్యాన్ని ఆవిష్కరించారు. మరోవైపు కొందరు సాధారణ పూనకాలతో జుట్టు విరబోసుకుని ఊగిపోయారు. పూజారుల కొరడాలు వారి శరీరాల మీద నాట్యం చేశాయి.

# మదనపల్లె ఘటనపై చంద్రబాబు తీవ్ర విచారం ..

చేసుకుని దర్యాప్తు జరిపారు. ఈ క్రమంలోనే బాలిక మృతదేహాన్ని ఎదురింట్లో గుర్తించారు. ఆ ఇంట్లో నివశించే కులవర్ధన్ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. బాలికను అత్యాచారం చేసి.. ఆ తర్వాత హత్య చేసినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో స్థానికంగా ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి.

నిందితుణ్ని తమకు అప్పగించాలంటూ బాలిక కుటుంబసభ్యులు, స్థానికులు ఆందోళనకు దిగారు. బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించేందుకు అంగీకరించలేదు. నిందితుణ్ని ఎన్‌కౌంటర్ చేయాలని డిమాండ్ చేస్తూ మదనపల్లె కదిరి బైపాస్ రోడ్డుపై ఆందోళనకు దిగారు. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది.విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ, మదనపల్లె సబ్ కలెక్టర్ బాలిక ఇంటికి చేరుకున్నారు. ఆందోళన చేస్తున్న వారికి సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలోనే హోం మంత్రి వంగలపూడి అనిత కూడా బాలిక కుటుంబసభ్యులకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. దీంతో పోస్టుమార్టం కోసం బాలిక మృతదేహాన్ని తరలించేందుకు కుటుంబసభ్యులు అంగీకరించినట్లు తెలిసింది.

# పరిహారం.. చెలగాటం

**గ్రీన్‌ఫీల్డ్ హైవేకు భారీగా భూసేకరణ**

**చెల్లింపుల విషయంలో మీనమేషాలు**

**సాంకేతిక సమస్యలు, విలువల తేడాతో కొంతమందికి అందలేదు**

**పంటలకు చెల్లించని నష్టపరిహారం**

**వేగంగా జరుగుతున్న పనులు**

**బాధిత రైతులలో ఆందోళన**

**ఎన్నిసార్లు వెళ్లి కలిసినా పట్టించుకోని అధికారులు**




క్రైం కౌంటర్ న్యూస్, అద్దంకి, ఫిబ్రవరి 17 బెంగళూ రు-కడప-విజయవాడ(బీకేవీ) గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతుం డటంతో భూములు కోల్పోయి పరిహారం అందని రైతులలో ఆందోళన నెలకొంది. పరిహారం విషయాన్ని పలుమార్లు అధికారులు, రోడ్డు నిర్మాణాన్ని పర్యవేక్షించే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన అంతంతమాత్రంగా ఉందని రైతులు వాపోతున్నారు. ప్రధానంగా అద్దంకి పట్టణ సమీపం నుంచి గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు వెళ్తుండటం, నామ్ రోడ్డు క్రాస్ చేసే ప్రాంతంలో ఛేంజ్ ఓవర్ రింగ్ ఏర్పాటు చేస్తుండటంతో పెద్దమొత్తంలో భూసేకరణ జరిగింది. అది అత్యంత విలువైన ఇళ్ల స్థలాలుగా అమ్మకాలు జరిగే భూమి కాగా పరిహారం చెల్లింపులో మాత్రం పంట పొలాలుగా నమోదైంది. దీంతో పరిహారం అత్యల్పంగా ఉంది. కొటికలపూడి, తిమ్మారెడ్డిపాలెం వద్ద పంట పరిహారానికి సంబంధించి అవార్డు ప్రకటన కూడా జరిగింది. కొంతమంది రైతులకు పరిహారం చెల్లింపు మాత్రం జరగలేదు. అప్పట్లో సాగుచేసిన సుబాబుల్ తోటలకు పరిహారం అంచనా వేస్తూ అవార్డు ప్రకటన చేశారు. సాంకేతిక కారణాలతో చెల్లింపు ఆలస్యమైంది.

**తక్కువ మంది కావడంతో..**

పరిహారం అందకుండా మిగిలిపోయింది తక్కువ మంది కావటంతో విషయా న్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నిర్మాణ పనులకు అడ్డంకులు చెప్పవద్దని, విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిహారం చెల్లింపులు జరిగేలా చేస్తామని స్థానికంగా పర్యవేక్షణ చేసే అధికారులు చెప్పారు. దీంతో ఇప్పటివరకు రైతులు వేచిచూడటంతోపాటు, పలుమార్లు రోడ్డు నిర్మాణ పర్యవేక్షణ అధికారులను కూడా కలిశారు. అయినా స్పందన అంతంతమాత్రమే.

**సెంటు రూ.10లక్షల వరకు..**

అద్దంకి పట్టణంలో సెంటు భూమి ధర (నామ్ రోడ్డు క్రాస్ చేసే ప్రాంతం)లో సుమారు రూ.10లక్షల వరకు ఉండగా ప్రభుత్వ రిజిస్ట్రేషన్ విలువ తక్కువగా ఉండటంతో తీవ్రంగా నష్టపోతున్నారు. అదేసమయంలో నామ్‌రోడ్డు క్రాస్ చేసే ప్రాంతంలో ఛేంజ్ ఓవర్ రింగ్‌రోడ్డులు ఏర్పాటు చేస్తున్నారు. దీంతో పెద్దమొత్తంలో భూసేకరణ జరిగింది. దీంతో పలుసార్లు సమస్యను రైతులు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తీసుకెళ్లగా అప్పట్లో బాపట్ల జిల్లా ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి రైతులకు న్యాయం చేయాలని ఆదేశించారు. దీంతో తొలుత హడావుడి చేసిన రెవెన్యూ, రోడ్డు నిర్మాణ సంస్థ పర్యవేక్షణ అధికారులు అనంతరం పూర్తిగా పక్కనపెట్టినట్లు రైతులు ఆరోపిస్తున్నారు. దీనికితోడు ప్రస్తుతం అద్దంకి నియోజకవర్గం బాపట్ల జిల్లా నుంచి ప్రకాశం జిల్లా పరిధిలోకి మారడంతో సమస్య అడుగున పడిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రోడ్డు నిర్మాణంలో భూమి కోల్పోతున్న వారికి వెంటనే పరిహారం అందేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# వెస్ట్ బైపాస్ పనులకు అవ'రాధా'లు

**ఎన్‌హెచ్‌కు రాధా సంస్థ ఝలక్**
**జక్కంపూడి వద్ద టవర్ల ఎత్తు పెంపు పనులకు ఆటంకం**
**లైన్లు మార్చేందుకు అనుమతి ఇవ్వని సంస్థ**
**కోర్టును ఆశ్రయించి స్టే.. పనులకు అవరోధం**
**రోజుకు రూ.8 లక్షలు అద్దె చెల్లిస్తున్న ఎన్‌హెచ్**
**న్యాయస్థానంలో బలమైన వాదనలు అవసరం**



క్రైం కౌంటర్ న్యూస్ ఫిబ్రవరి 17: విజయవాడ) : విజయవాడ పశ్చిమ బైపాస్ పనులు 98 శాతం పూర్తయ్యాయి. కేవలం 2 శాతం మిగిలి ఉన్నాయి. జక్కంపూడి వద్ద ఆర్వోబీ స్లాబ్, చిన్న అవుటపల్లి దగ్గర ల్యాండింగ్ పనులు ఉన్నాయి. చిన్న అవుటపల్లి దగ్గర పనులు తుది దశలో ఉన్నాయి. జక్కంపూడి ఆర్వోబీ స్లాబ్ పనులు ఇన్నాళ్లూ రైతులు వేసిన 12 కేసుల కారణంగా ఆలస్యమయ్యాయి. టవర్ల ఎత్తు పెంపు హామీ ఇవ్వటంతో రైతులు కూడా అంగీకరించారు. దీంతో ఎన్‌హెచ్ అధికారులు టవర్ల ఎత్తు పెంపు పనులు చేపట్టారు. ఇది పూర్తయితే పశ్చిమ బైపాస్‌లో ప్యాకేజీ-3 పనులు సంపూర్ణంగా అందుబాటులోకి వస్తాయి. సమస్య పరిష్కారమైందనుకున్న దశలో మరో కొత్త వివాదం వచ్చి పడింది.

**వివాదం ఇదీ..**

ల్యాంకోలైన్ టవర్ల ఎత్తు పెంపునకు సంబంధించి 'రాధా' అనే సంస్థ తెరపైకి వచ్చింది. ఈ లైన్ అధీకృతంగా తమకు చెందిందని హైకోర్టును ఆశ్రయించింది. ఈ లైన్ మార్చటం వల్ల విద్యుత ఉత్పత్తికి అంతరాయం ఏర్పడి తమకు నష్టం జరుగుతుందని, జిల్లా యంత్రాంగం, జాతీయ రహదారుల సంస్థ (ఎన్‌హెచ్) షట్‌డౌన్ చేయాలని బలవంతం చేస్తున్నారని, తమకు నష్టం జరుగుతుందని కోర్టును ఆశ్రయించింది. దీనిపై స్పందించిన కోర్టు ఎలాంటి తదుపరి చర్యలు తీసుకోవద్దని స్టే ఇచ్చింది. తమకు జరిగే నష్టాన్ని డెమరేజెస్ చార్జీల రూపంలో గంటకు రూ.36 చెల్లించాలని అంతకుముందు ఎన్‌హెచ్‌కు 'రాధా' సంస్థ తెలిపింది. టవర్ల ఎత్తు పెంపునకు 35 గంటల సమయం పడుతుంది కాబట్టి దాదాపు ఆ సంస్థకు రూ.12 కోట్లు చెల్లించాల్సి వస్తోంది.

**న్యాయస్థానంలో వాదనలు వినిపించని ఎన్‌హెచ్**

పశ్చిమ బైపాస్‌ను ఎట్టి పరిస్థితుల్లో పూర్తిచేయాలని ఓపక్క ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించింది. కానీ, ఆఖరి సమస్యను పరిష్కరించే విషయంలో ఎన్‌హెచ్ అధికారులు న్యాయపోరాటం చేయట్లేదు. ల్యాంకోలైన్ అనేది రాధా సంస్థకు సంబంధించినది కాదన్న విషయం ఎన్‌హెచ్‌కు తెలుసు. కొండపల్లి ల్యాంకో పవర్ ప్రాజెక్టు మూతపడిన నేపథ్యంలో అప్పులవారు గొడవలు చేశారు. నేషనల్ కంపెనీ ఆఫ్ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ)ను ఆశ్రయించారు. దీంతో ఎన్‌సీఎల్‌టీ లిక్విడేటర్‌ను నియమించి అమ్మకానికి పెట్టించింది. ల్యాంకో పవర్ ప్లాంట్‌ను మూడు యూనిట్లుగా విభజించి స్క్రాప్‌కు విక్రయించారు. ఒక యూనిట్‌ను రాధా సంస్థ, మరో యూనిట్‌ను రిలయెన్స్, మూడో యూనిట్, ల్యాంకో లైన్‌ను మయన్మార్‌కు చెందిన ఎంసీఎన్ అనే కంపెనీలు కొన్నాయి. రిలయెన్స్ కొన్న యూనిట్‌ను స్క్రాప్ కింద తీసుకెళ్లిపోయింది. ఎంసీఎన్ కంపెనీ పూర్తి డబ్బు చెల్లించకపోవటంతో యూనిట్‌తో పాటు ల్యాంకో ట్రాన్స్‌మిషన్ లైన్‌ను కూడా తొలగించలేదు. ఎంసీఎన్ కంపెనీకి, రాధా సంస్థల మధ్య ఏదైనా రహస్య ఒప్పందం జరిగిందా? ఇంకేమైనా ఉందా? అనేది స్పష్టంగా తెలియదు. కానీ ఎంసీఎన్ కంపెనీ కొన్న ల్యాంకో లైన్‌ను మాత్రం తమదిగా రాధా చెప్పుకుంటోంది. తాము విద్యుత ఉత్పత్తి చేస్తున్నట్టుగా కూడా చెప్పుకొంటూ టవర్ల ఎత్తు పెంపు వల్ల తమకు నష్టం జరుగుతుందని డిమాండ్ చేస్తోంది. స్టే తెచ్చుకున్న క్రమంలో సరైన విధంగా న్యాయపోరాటం చేయాల్సిన ఎన్‌హెచ్ అధికారులు ఇప్పటి వరకు సరైన వాదనలు వినిపించే ప్రయత్నం చేయలేదు.

**సమస్యకు పరిష్కారం ఇలా..**

ఎన్‌హెచ్ చేతులెత్తేసిన పరిస్థితుల్లో జిల్లా యంత్రాంగం కలగజేసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం దీనిని పూర్తి చేయించాలన్న కృతనిశ్చయంతో ఉన్న నేపథ్యంలో యుద్ధప్రాతిపదికన కోర్టులో సరైన వాదనలు వినిపించాలి. తనది కాకపోయినా ల్యాంకోలైన్‌కు రాధా సంస్థ ఎలా యాజమాన్యం అవుతుంది? ఈ సంస్థ లైసెన్స్ లేకుండా ఎలా విద్యుదుత్పత్తి చేస్తుంది? పవర్ పరే ?చజింగ్ అగ్రిమెంట్స్ (పీపీఏ)లే లేకుండా ఎలా విద్యుత ఉత్పత్తి చేస్తుంది? ల్యాంకోలైన్‌ను కొన్న ఎంసీఎన్ కంపెనీ వాదనలు ఏంటి? ఇలాంటి కీలకాంశాలను జిల్లా యంత్రాంగం కోర్టు ముందుకు తీసుకెళ్తే సమస్య పరిష్కారమయ్యే అవకాశం ఉంది.

**అద్దె భారం**

టవర్ల ఎత్తు పెంపు కోసం విద్యుత శాఖ నుంచి ఎమర్జెన్సీ రెస్టోరేషన్ టవర్స్ (ఈఆర్ఎస్)ను అద్దెకు తీసుకున్న ఎన్‌హెచ్ రోజుకు రూ.8 లక్షల చొప్పున అద్దె చెల్లిస్తోంది. రాధా సంస్థ అనుమతులు ఇవ్వకపోవటంతో ఇప్పటికి 30 రోజులైంది. ఇప్పటి వరకు రూ.2.40 కోట్ల అద్దె చెల్లించారు. స్టే ఉండటం, అనుమతులు ఇవ్వకపోవటంతో ఈ పనులకు మరింత సమయం పట్టే అవకాశం ఉంది.

# చిత్తూరు- తచ్చూరు హైవే ఇక లాంఛనమే

క్రైం కౌంటర్ న్యూస్, చిత్తూరు, ఫిబ్రవరి 17 చిత్తూరు జిల్లాకు వరంగా మారిన హైవేల్లో 'చిత్తూరు- తచ్చూరు ఎక్స్‌ప్రెస్ హైవే' ఒకటి. సుమారు మూడేళ్ల కిందట ప్రారంభమైన ఈ హైవే పనులు ఇప్పటికి పూర్తయ్యాయి. నెల రోజుల్లోగా ఈ హైవేను ప్రారంభించి, రాకపోకలకు అనుమతి ఇచ్చేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. దీంతో పాటు చెన్నై- బెంగుళూరు ఎక్స్‌ప్రెస్ హైవే పనులు కూడా చివరి దశలో ఉన్నాయి. ఈ రెండు పూర్తయితే జిల్లా పారిశ్రామిక ప్రగతి ఊపందుకోనుంది. చిత్తూరు- తచ్చూరు 6 లేన్ ఎక్స్‌ప్రెస్ హైవే పనుల్ని 2022 అక్టోబరులో రూ.4 వేల కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించారు. చిత్తూరు సమీపంలోని మాపాక్షి వద్ద ప్రారంభమవుతుంది. ఈ పనులను నాలుగు ప్యాకేజీలుగా పూర్తి చేశారు. మొదటి ప్యాకేజీ ఏపీలో 38.8 కి.మీ, తమిళనాడులో 5 కి.మీ పొడవు ఉండగా, దీని అంచనా విలువ రూ.1,484 కోట్లు. రెండోది ఏపీలో 5.88 కి.మీలు, తమిళనాడులో 11.70 కి.మీలు ప్రయాణిస్తుండగా, దీని అంచనా విలువ రూ.591.99 కోట్లు. మూడోది ఏపీలో 30.32 కి.మీలు, తమిళనాడులో 4.34 కి.మీలు పొడవున ఉండగా, దీని విలువ రూ.1,102.63 కోట్లు. నాలుగోది 20 కి.మీలూ తమిళనాడులోనే ప్రయాణించగా, దీని విలువ రూ.818.73 కోట్లు.

**చిత్తూరులో 62.3 కి.మీలు.. తిరుపతిలో 12.7**

చిత్తూరు- తచ్చూరు హైవే చిత్తూరు జిల్లాలో 62.3 కిలోమీటర్లు, తిరుపతి జిల్లాలో 12.7 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. మిగిలింది తమిళనాడులో ఉంటుంది. ఈ హైవే ప్రయాణించే ప్రాంతాలు పారిశ్రామికంగా, ఐటీ పరంగా అభివృద్ధి చెందడానికి అవకాశముంది. తమిళనాడులోని ఎన్నూరు పోర్టుకు అనుసంధానం చేస్తుండడంతో వాణిజ్యపరంగా ఎగుమతి, దిగుమతులకు అనుకూలంగా ఉంటుంది.

**ఈ నాలుగు ప్రాంతాల్లోనే ఎంట్రీ, ఎగ్జిట్**

చిత్తూరు 3.4 కి.మీ వద్ద, గంగాధరనెల్లూరు 12.4 కి.మీల వద్ద, శ్రీరంగరాజపురం 32 కి.మీల వద్ద, నగరి 60 కి.మీల వద్ద ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు ఉంటాయి.



ఈ ప్రాంతాల్లో మాత్రమే వాహనాల్ని హైవే మీదకు అనుమతిస్తారు. మిగిలిన ప్రాంతాల్లో ఎక్కడా వాహనాలు వచ్చి వెళ్లే అవకాశం ఉండదు.

**'బెంగళూరు- చెన్నై'కి అడ్డంకిగా మొగిలి ఘాట్**

చిత్తూరు- తచ్చూరు ఎక్స్‌ప్రెస్ హైవే పనులు పూర్తవ్వగా.. చిత్తూరు జిల్లా మీదుగా వెళుతున్న బెంగళూరు- చెన్నై ఎక్స్‌ప్రెస్ హైవే పనులు కూడా జోరుగా జరుగుతున్నాయి. బెంగళూరు- వి.కోట మధ్య ఇప్పటికే రాకపోకల్ని సాగిస్తున్నారు. వి.కోట నుంచి బంగారుపాళ్యం వరకు 90శాతానికిపైగా పనులు పూర్తయ్యాయి. ఫారెస్టు అనుమతుల కారణంగా మొగిలి ఘాట్ వద్ద మాత్రమే పనులు పెండింగులో ఉన్నాయి. దీన్ని కూడా ఈ ఏడాది సెప్టెంబరులో పూర్తి చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇది మొత్తం పొడవు 267 కి.మీలు ఉండగా.. కర్ణాటకలోని బేతమంగళం వద్ద ప్రారంభమై బైరెడ్డిపల్లె, బంగారుపాళ్యం, గుడిపాల వరకు జిల్లాలో 85 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. జిల్లాలో ప్రాజెక్టు అంచనా విలువ రూ.4,925కోట్లు. ఈ పనులను మూడు ప్యాకేజీలుగా విభజించారు. దీనికి జిల్లాలోని బైరెడ్డిపల్లె మండలం కమ్మనపల్లె వద్ద, బంగారుపాళ్యం మండలం మొగిలి వద్ద, గుడిపాల మండలం రామాపురం వద్ద ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు ఉన్నాయి.

# దక్షిణ కైలాసానికి కల్యాణ శోభ




క్రైం కౌంటర్ న్యూస్, శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 17 శ్రీకాళహస్తీశ్వరుడి మహాశివరాత్రి ఉత్సవాల్లో బుధవారం తెల్లవారు జామున జరిగే ఆదిదంపతుల కళ్యాణోత్సవానికి మంగళవారం రాత్రి నుంచే సంబరం ప్రారంభమైంది. శ్రీకాళహస్తి పట్టణంలోని కైకాలవారి పెండ్లిమండపాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. రంగురంగుల రంగవల్లులను తీర్చిదిద్దారు. నెహ్రూవీధిలో, నగరివీధిలో భక్తజనులు, పెళ్లిబృందాలు విడిది చేయడానికి బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఆదిదంపతుల కళ్యాణ సమయాన బ్యాలవివాహాలు జరగకుండా గట్టి నిఘా పెట్టారు. పట్టణంలోకి ప్రవేశించే అన్ని దారుల్లో చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. ఆ చెక్‌పోస్టుల వద్ద పోలీసులు, ఐసీడీఎస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు మకాం వేశారు. పట్టణంలోకి వచ్చే పెళ్లి బృందాలను పరిశీలించి మరీ పంపుతున్నారు. కాగా ఆదిదేవుడి పెళ్లికి జనం తండోపతండాలుగా తరలి వచ్చారు. నాలుగు మాడవీధులు జనంతో కిక్కిరిసిపోయాయి. సాయంత్రం వరకు పలుచగా కనిపించిన వీధులు రాత్రికి జనంతో నిండిపోయాయి. బుధవారం వేకువజామున 3 గంటల ప్రాంతంలో కల్యాణం నిర్వహించాలని ఆలయ పండితులు ముహూర్తం నిర్ణయించారు. టీటీడీ సమర్పించిన పట్టువస్త్రాలను ధరించి శ్రీకాళహస్తీశ్వరుడు గజవాహనంపై... జ్ఞానప్రసూనాంబదేవి సింహవాహనం అధిరోహించి పెండ్లిమండపానికి రాత్రి 11గంటల ప్రాంతంలో తరలివచ్చారు. మంగళవాయిద్యాలు, మేళతాళాలు మోగుతుండగా... పరివారం ముందు నడుస్తుండగా స్వామి అమ్మవార్లు పెండ్లిమండపం వద్దకు చేరుకున్నారు.పార్వతీ పరమేశ్వరుల కల్యాణఘడియలో వివాహం చేసుకునేందుకు పలు జంటలు తరలివచ్చాయి.

**పట్టువస్త్రాల సమర్పణ**

శివరాత్రి వేడుకల్లో భాగంగా మంగళవారం టీటీడీ, కాణిపాక దేవస్థానాల తరపున శ్రీకాళహస్తీశ్వరుడికి పట్టువస్త్రాలను సమర్పించారు.ఆలయంలోని అలంకార మండపంలో పట్టువస్త్రాలను అందజేశారు.

శ్రీకాళహస్తీశ్వరుడి మహాశివరాత్రి ఉత్సవాల్లో బుధవారం తెల్లవారు జామున జరిగే ఆదిదంపతుల కళ్యాణోత్సవానికి మంగళవారం రాత్రి నుంచే సంబరం ప్రారంభమైంది. శ్రీకాళహస్తి పట్టణంలోని కైకాలవారి పెండ్లిమండపాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. రంగురంగుల రంగవల్లులను తీర్చిదిద్దారు. నెహ్రూవీధిలో, నగరివీధిలో భక్తజనులు, పెళ్లిబృందాలు విడిది చేయడానికి బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఆదిదంపతుల కళ్యాణ సమయాన బ్యాలవివాహాలు జరగకుండా గట్టి నిఘా పెట్టారు. పట్టణంలోకి ప్రవేశించే అన్ని దారుల్లో చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. ఆ చెక్‌పోస్టుల వద్ద పోలీసులు, ఐసీడీఎస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు మకాం వేశారు. పట్టణంలోకి వచ్చే పెళ్లి బృందాలను పరిశీలించి మరీ పంపుతున్నారు. కాగా ఆదిదేవుడి పెళ్లికి జనం తండోపతండాలుగా తరలి వచ్చారు. నాలుగు మాడవీధులు జనంతో కిక్కిరిసిపోయాయి. సాయంత్రం వరకు పలుచగా కనిపించిన వీధులు రాత్రికి జనంతో నిండిపోయాయి. బుధవారం వేకువజామున 3 గంటల ప్రాంతంలో కల్యాణం నిర్వహించాలని ఆలయ పండితులు ముహూర్తం నిర్ణయించారు. టీటీడీ సమర్పించిన పట్టువస్త్రాలను ధరించి శ్రీకాళహస్తీశ్వరుడు గజవాహనంపై... జ్ఞానప్రసూనాంబదేవి సింహవాహనం అధిరోహించి పెండ్లిమండపానికి రాత్రి 11గంటల ప్రాంతంలో తరలివచ్చారు. మంగళవాయిద్యాలు, మేళతాళాలు మోగుతుండగా... పరివారం ముందు నడుస్తుండగా స్వామి అమ్మవార్లు పెండ్లిమండపం వద్దకు చేరుకున్నారు.పార్వతీ పరమేశ్వరుల కల్యాణఘడియలో వివాహం చేసుకునేందుకు పలు జంటలు తరలివచ్చాయి.

పట్టువస్త్రాల సమర్పణ

శివరాత్రి వేడుకల్లో భాగంగా మంగళవారం టీటీడీ, కాణిపాక దేవస్థానాల తరపున శ్రీకాళహస్తీశ్వరుడికి పట్టువస్త్రాలను సమర్పించారు.ఆలయంలోని అలంకార మండపంలో పట్టువస్త్రాలను అందజేశారు.

# స్థానిక పోరు.. సన్నద్ధత జోరు

క్రైం కౌంటర్ న్యూస్, చిత్తూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 17 స్థానిక సంస్థల ఎన్నికలకు ఓటరు జాబితాను మార్చి 9 నాటికి అన్నిచోట్ల ప్రచురించేందుకు సిద్ధంచేసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఉత్తర్వులు జారీచేశారు. దీంతో మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశాలతో కలెక్టరేట్‌లోని ఎన్నికల విభాగం నుంచి ఓటర్ల జాబితా తరలింపు ప్రారంభమైంది. అన్ని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలకు ఈ జాబితాలను అందజేయనున్నారు. జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయ సిబ్బంది చిత్తూరు నగరపాలక సంస్థ సిబ్బంది ఓటరు జాబితాలు తీసుకోగా.. పలమనేరు, పుంగనూరు, కుప్పం, నగరి మునిసిపాలిటీలకు బుధవారం అందిస్తారు. ఈ ఏడాది జనవరి ఒకటికి అర్హతతో కూడిన ఫొటో ఓటరు జాబితాలను తరలిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీ స్థాయిలో ఓటరు జాబితాలను సులువుగా తయారుచేసేందుకు వీలుగా ఎలక్టోరల్ రోల్ మేనేజ్‌మెంట్ సిస్టం (ఈఆర్ఎంఎ?స)ను వినియోగించనున్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో ఓటరు జాబితాలను సిద్ధం చేస్తున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం సహకారంతో అసెంబ్లీ నియోజకవర్గాలవారీగా ఓటర్ల జాబితాలు ఈఆర్ఎంఎస్ సర్వర్ల నుంచి మునిసిపల్, గ్రామ పంచాయతీ అధికారుల లాగిన్‌కి డేటా వెళ్లనుంది. వాటినుంచి పంచాయతీ, పుర, నగరపాలక సంస్థల్లో వార్డులు, డివిజన్లవారీగా ఓటరు జాబితాలు సిద్ధం చేయనున్నారు. సాఫ్ట్‌వేర్ అందుబాటులోకి రాగనే పంచాయతీ కార్యదర్శులకు కొత్త ఓటర్ల చేరికలు, మృతుల తొలగింపు, మార్పులు- చేర్పులు చేయడానికి అవకాశం కల్పించనున్నారు. ఈ ప్రక్రియ పూర్తయ్యాక మార్చి 9న ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించేందుకు



కసరత్తు చేస్తున్నారు.

**20న ఎన్నికల నిర్వహణపై శిక్షణ**


పంచాయతీ ఓటర్ల జాబితా తయారీ, ఎన్నికల నిర్వహణపై ఈనెల 20న డీపీవో, డీఎల్డీవో, డిప్యూటీ ఎంపీడీవోలకు శిక్షణనిస్తున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని సూచించారు. మంగళవారం ఆమె విజయవాడ నుంచి డీపీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ నుండి ఓటరు జాబితాలను తీసుకుని, వాటి నుంచి మండలాలు, గ్రామ పంచాయతీలు, వార్డులవారీగా జాబితాలను సిద్ధంచేయాలన్నారు. వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి మార్పులు- చేర్పులు చేయాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు ప్రతి ఇంటికి వెళ్ళి గ్రామాల్లో వివరాలు సేకరించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీపీవో సుధాకర్‌రావు, డీఎల్డీవో రవికుమార్, డిప్యూటీ ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.


# సినిమా



## వారణాసిలో నా పాత్ర అదే..

పాన్ ఇండియా మోస్ట్ అవైటెడ్ మూవీ వారణాసి. డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా నటిస్తున్న సినిమా కావడంతో ఇప్పటికే భారీ హైప్ నెలకొంది. ఈ మూవీ కోసం యావత్ సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పాన్ వరల్డ్ స్థాయిలో జక్కన్న తెరకెక్కిస్తున్న ఈ ప్రాజెక్టులో గ్లోబల్ స్ట్?ర్ బ్యూటీ ప్రియాంక చోప్రా, మలయాళీ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఇదివరకు వీరి పాత్రలను రివీల్ చేస్తూ జక్కన్న షేర్ చేసిన పోస్టర్స్ మరింత ఆసక్తిని కలిగించాయి. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది వేసవిలో విడుదల చేయనున్నారు. ఈ క్రమంలోనే వారణాసి షూటింగ్ వేగంగా జరుగుతుంది. అయితే ఈ సినిమాకు సంబంధించిన ప్రతి చిన్న విషయంపై ఎంతో క్యూరియాసిటి నెలకొంది. ఎప్పుడెప్పుడు అప్డేట్స్ రివీల్ చేస్తారా ? అని ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రంలో రుద్ర పాత్రలో మహేష్ బాబు.. మందాకిని పాత్రలో ప్రియాంక చోప్రా, కుంభ పాత్రలో పృథ్వీరాజ్ సుకుమారన్ కనిపించనున్నారు. ఇప్పటివరకు కేవలం మూడు పాత్రలను మాత్రమే జక్కన్న రివీల్ చేశారు. అలాగే మహేష్ బాబు పాత్రకు సంబంధించిన గ్లింప్స్ పంచుకున్నారు. అయితే ఈ సినిమాలో విలక్షణ నటుడు ప్రకాష్ రాజు సైతం ఓ పాత్రలో కనిపించనున్నారట. గతంలో ఓ సందర్భంలో ఈ విషయాన్ని లీక్ చేసిన ఆయన.. ఇప్పుడు తన పాత్ర గురించి చెప్పుకొచ్చారు. వారణాసి సినిమా అద్భుతమైన షెడ్యూల్ ముగిసిందని.. తనలో నటుడి ఆకలిని తీర్చిందని ప్రకాష్ రాజ్ అన్నారు. రాజమౌళి, మహేష్, పృథ్వీరాజ్, ప్రియాంకలతో కలిసి పనిచేయడం ఎంతో ఉత్తేజాన్ని ఇచ్చింది. తదుపరి షెడ్యూల్ కోసం వెయిట్ చేస్తున్నానని అన్నారు. ఇక ఇటీవల ఓ డిబేట్ లో పాల్గొన్న ఆయన.. తాను వారణాసి సినిమాలో మహా శివ భక్తుడి పాత్ర పోషిస్తున్నానని అన్నారు. అలాగే దృశ్యం 3లోనూ నటిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. దీంతో ఇప్పుడు ప్రకాష్ రాజ్ చేసిన కామెంట్స్ నెట్టింట వైరలవుతున్నాయి.





## ఈ ఆకులను చీప్‌గా చూడకండి..

ప్రకృతి ఎన్నో సహజసిద్ధమైన, వ్యాధి నిరోధక శక్తిని పెంచే ఔషధ మొక్కలను ప్రసాదించింది. వీటితో పలు అనారోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చు.. అలాంటి ఔషధ మొక్కలలో వాము మొక్క ఒకటి.. వాము ఆకులలో ఎన్నో పోషకాలతో పాటు.. ఔషధ గుణాలు దాగున్నాయి. వాము ఆకులోని యాంటీ ఆక్సిడెంట్స్, పోషకాలు శరీరానికి ఎంతో మేలు చేయడంతోపాటు.. సీజనల్‌గా వచ్చే జలుబు, దగ్గు సమస్యలను నియంత్రిస్తాయి.. అందుకే దీనిని పవర్‌ఫుల్ హెర్బల్ ప్లాంట్ అంటారు..అయితే.. వాము ఆకులను పలు ప్రాంతాలలో పలు విధాలుగా పిలుస్తారు. స్థానికంగా "దగ్గాకు" లేదా "బజ్జీ ఆకు" అని కూడా పిలుస్తారు.. సంస్కృతంలో దీనిని కర్పూరవల్లి అని వ్యవహరిస్తారు. ఈ మొక్క అనేక ఔషధ, సుగంధ విలువలను కలిగి ఉంది. ఇది జీర్ణశక్తిని పెంపొందిస్తుంది. ఎసిడిటీ సమస్యలను నివారిస్తుంది.. గట్ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. వాము ఆకులో విటమిన్ ఎ, సి, సెలీనియం, జింక్ వంటి కీలకమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు శరీర జీవక్రియను మెరుగుపరచడంలో సహాయపడతాయి.

వాము ఆకులను సంప్రదాయకంగా కడుపు నొప్పి, అజీర్ణం, నెలసరి సమస్యలు, అతిసారం, బరువు తగ్గడం, పంటి నొప్పి, చనుబాలు పట్టడం, జలుబు వంటి అనేక రకాల ఆరోగ్య సమస్యలకు ఇంటి చిట్కాగా ఉపయోగిస్తారు. ఈ ఆకులు పొత్తికడుపు కండరాలను సడలించి, అపానవాయువు, మలబద్ధకం వంటి లక్షణాలను నివారిస్తాయి.వామాకు బజ్జీలు..

వాము ఆకు కేవలం ఔషధ గుణాలను మాత్రమే కాకుండా, ఆహార పదార్థాలకు రుచిని అందించే సుగంధ మూలికగా కూడా ఉపయోగపడుతుంది. దీనిని బజ్జీలుగా, స్నాక్స్‌గా తీసుకోవచ్చు. సలాడ్లు, సూప్‌లలో చేర్చడం లేదా నేరుగా ఆకులను తినడం ద్వారా కూడా దీని ప్రయోజనాలను పొందవచ్చు. వాము ఆకు డికాక్షన్ లేదా హెర్బల్ టీ రూపంలో కూడా తీసుకోవచ్చు.. ఉదయాన్నే తాగితే మరిన్ని ప్రయోజనాలు లభిస్తాయని పేర్కొంటున్నారు ఆయుర్వేద నిపుణులు..

వాము ఆకు మొక్కలు సాధారణంగా రెండు రకాలుగా లభిస్తాయి: ఒకటి పెద్ద, ఆకుపచ్చని, మందపాటి ఆకులతో కూడిన రకం, మరొకటి అలంకరణ కోసం పెంచే వెరిగేటెడ్ రకం. ఈ రెండు రకాలూ ఔషధ ప్రయోజనాలకు ఉపయోగపడతాయి. వాము ఆకు వంటి సుగంధ మూలికలు దోమలను నిరోధించే (మస్కిటో రెపల్లెంట్) గుణాలను కూడా కలిగి ఉంటాయి. వీటి సువాసన దోమలను దూరంగా ఉంచడంలో సహాయపడుతుంది.

ఇటువంటి ఔషధ మొక్కలను పెంచి, వాటి ప్రయోజనాలను అవగాహన చేసుకోవడం ద్వారా మన ఆరోగ్యాన్ని సహజ సిద్ధంగా కాపాడుకోవచ్చు. ఈ వాము మొక్కలను కిచెన్ గార్డెన్లలో సులభంగా పెంచుకోవచ్చు. ఒక్కసారి మొక్క నాటితే చాలు.. అవి ఏపుగా పెరుగుతుంది..



## చేదుగా ఉందని ఛీ..ఛీ అంటున్నారా..?

కాకరకాయలో విటమిన్ సి, విటమిన్ ఎ, బి విటమిన్లు వంటి పోషకాలు, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు ఉంటాయి. ఇంకా, కాకరకాయలో యాంటీఆక్సిడెంట్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. కాకరకాయ కాలేయంలో కొవ్వును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. కాకరకాయ తినడం వల్ల శరీరం విషాన్ని తొలగించడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి, ఆరోగ్యకరమైన జీర్ణక్రియను నిర్వహించడానికి సహాయపడుతుంది. అందువల్ల, క్రమం తప్పకుండా దాని రసం తాగడం వల్ల అనేక ప్రయోజనాలు లభిస్తాయి.

కాకరకాయ తినడం వల్ల శరీరంలోని విషపూరిత పదార్థాలు బయటకు వెళ్లిపోతాయి. కాకరకాయ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. గుండె సంబంధిత వ్యాధులు తగ్గుతాయి. దీనిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇవి కాలేయపు మంటను తగ్గిస్తాయి. కాలేయ ఆరోగ్యానికి చేదు కాకరకాయ ఉత్తమమైనది.

కాకరకాయ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో చాలా ప్రభావవంతంగా ఉంటుంది. కాకరకాయలో పాలీపెప్టైడ్-పి అనే ఇన్సులిన్ లాంటి సమ్మేళనం ఉంటుం. ఇది సహజంగా రక్తంలో చక్కెరను తగ్గించడంలో సహాయపడుతుంది. కాకరకాయను టైప్ 1, టైప్ 2 డయాబెటిస్ రోగులకు సహజ నివారణగా ఉపయోగిస్తారు. ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో కాకరకాయ రసం తాగడం డయాబెటిక్ రోగులకు ప్రయోజనకరంగా ఉంటుంది.కాకరకాయ శరీరం నుండి విషాన్ని తొలగించడం ద్వారా రక్తాన్ని శుభ్రపరుస్తుంది. కాకరకాయలోని యాంటీఆక్సిడెంట్ మరియు యాంటీ బాక్టీరియల్ లక్షణాలు రక్తాన్ని శుద్ధి చేయడంలో సహాయపడతాయి, ఇది చర్మ పరిస్థితులను మెరుగుపరుస్తుంది మరియు రక్త సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇది మొటిమలు, మచ్చలు మరియు చర్మ అలెర్జీలు వంటి సమస్యలను క్రమంగా తొలగిస్తుంది.

కాకరకాయ లివర్ టానిక్ లా పనిచేస్తుంది. ఇది లివర్ ను డిటాక్సిఫై చేసి దాని పనితీరును మెరుగుపరుస్తుంది. కాకరకాయ లివర్ ఫ్యాట్ ను తగ్గించి లివర్ వ్యాధిని నివారిస్తుంది. కాకరకాయ జీర్ణక్రియకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీనిలోని అధిక ఫైబర్ కంటెంట్ మలబద్ధకం నుండి ఉపశమనం పొందటానికి, జీర్ణక్రియను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. కాకరకాయలోని ఫైబర్ ప్రేగులను శుభ్రపరుస్తుంది. క్రమం తప్పకుండా ప్రేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. ఇది గ్యాస్, అజీర్ణం, ఆమ్లత్వం వంటి సమస్యలను నివారిస్తుంది.

కాకరకాయ తినడం బరువు తగ్గడానికి ప్రయోజనకరంగా ఉంటుంది.

## కంగారూల కొంప ముంచిన వాన..

టీ20 ప్రపంచకప్ 2026లో ఆస్ట్రేలియాకు ఊహించని షాక్ తగిలింది. శ్రీలంక వేదికగా జరుగుతున్న ఈ మెగా టోర్నీలో మాజీ ఛాంపియన్ ఆస్ట్రేలియా గ్రూప్ దశలోనే ఇంటికి వెళ్లాల్సి వచ్చింది. పల్లెకెలెలో మంగళవారం (ఫిబ్రవరి 17) జింబాబ్వే, ఐర్లాండ్ మధ్య జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా ఒక్క బంతి కూడా పడకుండానే రద్దయింది. దీంతో ఇరు జట్లకు చెరో పాయింట్ లభించగా, జింబాబ్వే మొత్తం 5 పాయింట్లతో గ్రూప్-బి నుంచి సూపర్-8కు అర్హత సాధించింది. ఫలితంగా ఆస్ట్రేలియా ఆశలు గల్లంతయ్యాయి.

ఈ టోర్నీలో ఆస్ట్రేలియా ప్రదర్శన అత్యంత పేలవంగా ఉంది. తొలి మ్యాచ్‌లో ఐర్లాండ్‌ను ఓడించినప్పటికీ, ఆ తర్వాత జరిగిన మ్యాచ్‌లలో జింబాబ్వే, శ్రీలంక చేతిలో ఘోర పరాజయాలను మూటగట్టుకుంది. ముఖ్యంగా జింబాబ్వే చేతిలో 23 పరుగుల తేడాతో ఓడిపోవడం ఆసీస్ కొంప ముంచింది. ఆ తర్వాత శ్రీలంకపై జరిగిన చావో రేవో పోరులో 8 వికెట్ల తేడాతో ఓటమి పాలైంది. గాయాల కారణంగా పాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్ వంటి స్టార్ బౌలర్లు దూరం కావడం, కెప్టెన్ మిచెల్ మార్ష్ గాయపడటం ఆ జట్టును తీవ్రంగా దెబ్బతీశాయి. 17 ఏళ్ల తర్వాత (2009 తర్వాత) ఆస్ట్రేలియా గ్రూప్ స్టేజ్‌లోనే నిష్క్రమించడం ఇదే మొదటిసారి.

మరోవైపు జింబాబ్వే ఈ టోర్నీలో అద్భుతాలు చేస్తోంది. పటిష్టమైన ఆస్ట్రేలియాను ఓడించి సంచలనం సృష్టించిన ఆ జట్టు, ఐర్లాండ్‌తో మ్యాచ్ రద్దు కావడంతో లభించిన పాయింట్‌తో సూపర్-8 బెర్తును ఖరారు చేసుకుంది. టీ20 ప్రపంచకప్ చరిత్రలో జింబాబ్వే టాప్-8 దశకు చేరుకోవడం ఇదే తొలిసారి. గ్రూప్-బి నుంచి శ్రీలంక, జింబాబ్వే జట్లు ముందుకు సాగగా, ఆస్ట్రేలియా, ఐర్లాండ్, ఒమన్ టోర్నీ నుంచి నిష్క్రమించాయి.

ఇక గ్రూప్-ఏ విషయానికొస్తే, పాకిస్థాన్ పరిస్థితి కూడా ఆందోళనకరంగానే ఉంది. బుధవారం (ఫిబ్రవరి 18) కొలంబో వేదికగా నమీబియాతో పాక్ తలపడనుంది. ఈ మ్యాచ్‌లో పాక్ గెలిస్తే లేదా వర్షం కారణంగా మ్యాచ్ రద్దయినా 5 పాయింట్లతో సూపర్-8కు చేరుకుంటుంది. ఒకవేళ నమీబియా చేతిలో పాక్ ఓడిపోతే, అప్పుడు 4 పాయింట్లతో ఉన్న అమెరికా మెరుగైన నెట్ రన్ రేట్ కారణంగా సూపర్-8కు వెళ్లే అవకాశం ఉంది. ప్రస్తుతం కొలంబోలో వర్షం కురిసే అవకాశాలు 50-60% ఉండటంతో, వరుణుడు పాక్‌ను ఆదుకుంటాడో లేక అమెరికాకు అదృష్టం పట్టిస్తాడో చూడాలి.



## ఐపీఎల్ కంటే ముందే టీ20 పండగ..

ప్రపంచవ్యాప్తంగా టీ20 లీగ్‌ల హవా కొనసాగుతోంది. ఐపీఎల్ సృష్టించిన ప్రభంజనంతో ప్రతి దేశం తమ సొంత లీగ్‌ను ప్రారంభించింది. అయితే ఇప్పుడు క్రికెట్ ప్రపంచంలో ఒక అద్భుతమైన మార్పు చోటుచేసుకోబోతోంది. ఐపీఎల్ తర్వాత అత్యంత ప్రజాదరణ పొందిన లీగ్‌గా పేరుగాంచిన ఆస్ట్రేలియాకు చెందిన బిగ్ బాష్ లీగ్ భారత్‌లోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది. ఇది వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా, క్రికెట్ ఆస్ట్రేలియా ఈ దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. బిగ్ బాష్ లీగ్ తదుపరి సీజన్ ఆరంభ వేడుకలు, మొదటి మ్యాచ్‌ను భారత గడ్డపై నిర్వహించాలని ఆస్ట్రేలియా బోర్డు యోచిస్తోంది.ఆస్ట్రేలియన్ మీడియా కథనాల ప్రకారం.. బిగ్ బాష్ లీగ్ 2026-27 సీజన్ ప్రారంభ మ్యాచ్ ఆస్ట్రేలియాలో కాకుండా భారత్‌లో జరగనుంది. భారతీయ మార్కెట్‌ను ఆకట్టుకోవడంతో పాటు, ఇక్కడి అభిమానులకు తమ లీగ్‌ను మరింత దగ్గర చేయడమే లక్ష్యంగా క్రికెట్ ఆస్ట్రేలియా ఈ మాస్టర్ ప్లాన్ వేసింది. దీనికోసం క్రికెట్ ఆస్ట్రేలియాకు చెందిన ఇద్దరు ఉన్నతాధికారులు ఇప్పటికే భారత్‌లో పర్యటించారు. ఇక్కడి స్టేడియాల సౌకర్యాలు, లాజిస్టిక్స్ మరియు ఇతర సాంకేతిక అంశాలను వారు నిశితంగా పరిశీలించినట్లు సమాచారం. ఈ ప్రతిపాదన గనుక కార్యరూపం దాల్చితే, ఐపీఎల్ 2027 ప్రారంభానికి ముందే భారత క్రీడాభిమానులకు విదేశీ లీగ్ మజా రుచి చూసే అవకాశం దక్కుతుంది.

ఈ చారిత్రాత్మక మ్యాచ్‌కు వేదికగా చెన్నైలోని ఎం.ఏ.చిదంబరం స్టేడియం (చెపాక్) నిలిచే అవకాశం ఉందని ా జుచీ నివేదిక వెల్లడించింది. ప్రస్తుత ఛాంపియన్ పెర్త్ స్కార్చర్స్ తన మొదటి మ్యాచ్‌ను చెన్నైలో ఆడే ఛాన్స్ ఉంది. పెర్త్ టైమ్ జోన్ భారత కాలమానంతో దాదాపు దగ్గరగా ఉండటం దీనికి ప్రధాన కారణం. ఈ విషయంలో వెస్ట్రన్ ఆస్ట్రేలియా క్రికెట్ అసోసియేషన్ (ఔూజూూ) అధికారులు కూడా ఎంతో ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే క్రికెట్ ఆస్ట్రేలియా ఇంకా తన ఎనిమిది క్లబ్‌లకు ఈ విషయంపై అధికారిక సమాచారం ఇవ్వలేదు. కేవలం ప్రాథమిక చర్చలు మరియు క్షేత్రస్థాయి పరిశీలనలు మాత్రమే జరుగుతున్నాయి.క్రికెట్ ఆస్ట్రేలియా ఇంత భారీ సాహసం చేయడానికి బలమైన కారణం ఉంది. బిగ్ బాష్ లీగ్‌లో ఉన్న 8 క్లబ్‌లలో కనీసం రెండింటిలో వాటాలను విక్రయించాలని బోర్డు భావిస్తోంది. ఇందుకోసం ఐపీఎల్ ఫ్రాంచైజీ యజమానులను ఆకర్షించడమే వారి ప్రధాన ఉద్దేశం. ఇప్పటికే ఇంగ్లాండ్‌కు చెందిన ద హండ్రెడ్ లీగ్‌లో ఐపీఎల్ యజమానులు పెట్టుబడులు పెట్టారు. అదే బాటలో బిగ్ బాష్ క్లబ్‌లను కూడా ఐపీఎల్ దిగ్గజాల చేతుల్లో పెట్టడం ద్వారా లీగ్ ఆర్థిక స్థితిని పెంచాలని ఆస్ట్రేలియా చూస్తోంది. ఒకవేళ ఇది జరిగితే, విదేశీ లీగ్ మ్యాచ్ భారత్‌లో జరగడం చరిత్రలో ఇదే మొదటిసారి అవుతుంది.




Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H No: 21-119, West Ibrahimpatnam, Krishna, Andhra Pradesh - 521456. . Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2844. Ph:9849707349 email:kvp6858@gmail.com